తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
25 నవంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 163
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## 28న హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం

### కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానం

రాంచీ తరంగాలు
జార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ఈ నెల 28న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తాజా ఎన్నికల్లో జెఎంఎం నేతృత్వంలోని ఇండియా వేదిక ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. గవర్నర్ సంతోష్ గంగ్వార్‌ను ఆదివారం కలిసిన హేమంత్ సోరెన్ తన రాజీనామా సమర్పించారు. మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. రాజీనామాను ఆమోదించిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేవరకూ తాత్కాలిక ముఖ్యమంత్రిగా -మిగతా 3 లో




# 9 రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు

- డిసెంబరుసెంబరు 1 నుంచి 9 వరకు.. రాష్ట్రమంతా ప్రజాపాలన విజయోత్సవాలు
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- పెద్దపల్లిలో యువతతో సీఎం రేవంత్‌రెడ్డి సభ
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు
- 26 నియోజకవర్గాల్లో గురుకులాలకు శ్రీకారం
- కేబీఆర్ పార్కు చుట్టూ కూడళ్ల అభివృద్ధికీ..
- దామరచర్లలో విద్యుత్తు కేంద్రం ప్రారంభం

తరంగాలు హైదరాబాద్,
రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ వ్యాప్తంగా డిసెంబరు 1 నుంచి 9 వరకు ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఉత్సవాల్లో భాగంగా కీలకమైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. -మిగతా 3 లో



## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్-తరంగాలు
తన ఇల్లు విషయంలో వస్తున్న వార్తలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. మధురానగర్‌లో తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ.. "సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. 44 ఏండ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు దుష్ప్రచారం -మిగతా 3 లో

# తెలంగాణ విముక్తికి మరో ఉద్యమం



- 60 ఏండ్ల స్వరాష్ట్ర పోరాటంలో చెరిగిపోని సంతకం కేసీఆర్
- 29న రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


తరంగాలు హైదరాబాద్
కాంగ్రెస్ కంబంధ హస్తాల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరముందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివార హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను స్ఫూర్తిగా -మిగతా 3 లో



## నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- అదానీపై జేపీసీ వేయాలి
- కేంద్రం వైఖరిపై ప్రధాని ప్రకటన చేయాలి
- అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల డిమాండ్

తరంగాలు న్యూఢిల్లీ
పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అదానీ అవినీతిపై చర్చించాలి. కేంద్రం వైఖరిని ప్రధాని మోడీ ప్రకటించాలి.. ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ -మిగతా 3 లో



## ఏపీలో బలపడిన అల్పపీడనం

- నేడు వాయుగుండంగా మారే అవకాశం
- 27, 28 తేదీల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు
- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ

తరంగాలు అమరావతి
హిందూ మహాసముద్రంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలపడింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదిలి ఈ నెల 25న దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగాలపై వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో రెండు రోజుల్లో వాయువ్య దిశగా -మిగతా 3 లో



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

- ఏఐసీసీ అగ్ర నేతలతో సమావేశం
- మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం

హైదరాబాద్
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎంపీలు కూడా హస్తినకు వెళుతున్నట్లు తెలిసింది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ జరుగుతందనే ఊహాగానాల మధ్య రేవంత్ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. -మిగతా 3 లో



## డేటా ఎంట్రీ కీలకమైనది

- డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించండి
- జార్ఖండ్ నుంచి కలెక్టర్లు, ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క ఆదేశం

తరంగాలు హైదరాబాద్
సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందనీ, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జారండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులు,కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. కాబట్టి వారికి ఫోన్‌కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేయాలని సూచించారు. వారిని అందుబాటులో -మిగతా 3 లో

# తిరుపతిలో బాలికపై లైంగికదాడి



**తిరుపతి :** చాక్లెట్లు కొనిస్తానని చెప్పి ఏడేండ్ల బాలికపై ఓ యువకుడు లైంగికదాడికి పాల్పడిన ఘటన తిరుపతిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు తిరుపతి ఎంఆర్ పల్లికి చెందిన బాలాజీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పది రోజులు క్రితం పక్కింటి బాలికను ఇంట్లో ఎవరూ లేని సమయంలో చాక్లెట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని బాలికను బెదిరించాడు. అప్పటి నుంచి బాలిక కొంత నలతగా ఉండేది. శనివారం బాలికకు తీవ్ర కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు అనుమానం వచ్చి బాలికను ప్రశ్నించడంతో యువకుడు తన పైన చేసిన అఘాయిత్యాన్ని వివరించింది. బాలిక తల్లిదండ్రులు ఎస్వి క్యాంపస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను వైద్యపరీక్షల నిమిత్తం పోలీసులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడు బాలాజీని అదుపులోకి తీసుకొని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచి

### మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్‌తరంగాలు**
తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా పనిచేస్తున్నదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని మన్సూరాబాద్‌లో జరిగిన పెరిక సామాజిక తరగతి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వన భోజనాలు సామాజిక తరగతుల ఐక్యతకు తోడ్పడతాయన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేపట్టిందనీ, దీంతో సామాజిక తరగతుల జనాభా తెలుస్తున్నదన్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ పథకాలు, ఆయా వృత్తుల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఆ సర్వేలో కుల పెద్దలు పాల్గొనాలనీ, సర్వే చేసే వారికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. రూ. 50 కోట్ల నిధులు కేటాయించామన్నారు. యువత ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకునేందుకు దోహద పడుతుందని తెలిపారు.కుల గణన చేసుకోవటం మూలంగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరం అభివృద్ధి చేందేందుకు ఉపయోగపడుతున్నదని చెప్పారు. ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ పెరిక కుల కార్పోరేషన్ సాధన సమితి కోరిక మేరకు పెరిక కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.50 కోట్లు కేటాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ అంశం లో అత్యంత ముఖ్య పాత్ర పోషించిన ఆనాటి బీసీ డీక్లరేషన్ కమిటీ చైర్మెన్, ప్రస్తుత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితమేనన్నారు. ఆయనతో పాటు ఇందుకు కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కుల పెద్దలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు



**హైదరాబాద్:తరంగాలు**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు మరికొందరికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. బీఎన్ఎస్ 35(3) కింద హుజూరాబాద్ పోలీసులు ఈ నోటీసులు జారీ చేశారు. దళిత బంధు నిధులు విడుదల చేయాలంటూ ఈ నెల 9న బీఆర్ఎస్ ధర్నా నిర్వహించారు. అయితే, అనుమతి లేకుండా హైవేపై ధర్నా చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించారని నోటీసుల్లో పేర్కొన్నారు.

# తలసేమియా బాధితులకు అండగా నిల్చిన క్రెడాయి సంస్థ






-రక్తదానం ప్రాణదానంతో సమానం...
-రక్తదాన శిభిరం ప్రారభించిన ఎమ్మెల్యే నాయిని..




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 24 (తరంగాలు)**
వరంగల్ యూత్ క్రెడాయి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ప్రారభించిన ఎమ్మెల్యే నాయిని...తలసేమియా బాధితులకు అండగా నిల్చిన క్రెడాయి సంస్థను,భవన నిర్మాణాలతో పాటు సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. ఆదివారం రోజున హనుమకొండలోని - ఆవరణలో వరంగల్ జిల్లా క్రెడాయి సంస్థ యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలనీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఆరోగ్యావంతమైన సగటు మానవులు ఏడాదిలో కనీసం నాలుగు సార్లు రక్తదానం చేయాలనీ కోరారు. భవన నిర్మాణ రంగంతో పాటు ఇటువంటి సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు,క్రెడాయి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి,కోశాధికారి జగన్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి,జిల్లా ధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,అమర్ శాఖమూరి,ఎన్. రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జె.మనోహర్ సంయుక్త కార్యదర్శులు రజినీకాంత్,రాజేందర్ రెడ్డి, కోశాదిఖారి వెంకటమల్లారెడ్డి,బిళ్ళ రమణ రెడ్డి, యూత్ సభ్యులు హర్ష,రోహిత్,ఏక సాయి,ఉదయ్,సందీప్,శాంతాన్ తదితరులు పాల్గొన్నారు.


## -సుప్రీంకోర్టులో న్యాయవాది పిటిషన్



న్యూఢిల్లీ : అదానీపై అమెరికా న్యాయస్థానంలో ప్రాసిక్యూటర్లు అవినీతి, లంచం అభియోగాలు మోపిన నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించాల్సిందిగా అభ్యర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అదానీ, ఆయన సన్నిహితులు భారత ప్రభుత్వ అధికారులకు రూ.2,236 కోట్ల మేర ముడుపులు అందించారంటూ అమెరికా న్యాయస్థానంలో అభియోగాలు మోపినందున వాటిపై భారత దర్యాప్తు సంస్థలు కూడా విచారణ జరిపేలా ఆదేశాలు జారీ చేయాలని న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టును కోరారు. అదానీ గ్రూప్ అనేక అవకతవకలకు పాల్పడిందని ఆరోపణలు వచ్చాయని, దేశ ప్రయోజనాల దృష్ట్యా వాటిపై కూలంకషంగా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉన్నదని పిటిషనర్ అభ్యర్థించారు. విశాల్ తివారీ తన పిటిషన్‌లో సెబీ పనితీరును కూడా ప్రశ్నించారు. వాటాల ధరలను ఎక్కువగా చేసి చూపడం, సెక్యూరిటీల నిబంధనల ఉల్లంఘన, లావాదేవీలను బయటపెట్టకపోవడం వంటి ఆరోపణలకు సంబంధించి అదానీ గ్రూపుపై విచారణ జరపాల్సిందిగా గత సంవత్సరం మార్చిలో సెబీని సుప్రీంకోర్టు ఆదేశించిందని, అయితే ఇప్పటి వరకూ ఆ వివరాలు బహిర్గతం చేయలేదని, ఈ జాప్యం కారణంగా మదుపుదారుల విశ్వాసం సన్నగిల్లిందని తెలిపారు. సెబీపై విశ్వాసాన్ని కలిగించేందుకు, దాని పారదర్శకతను నిరూపించేందుకు దర్యాప్తు వివరాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. లేకుంటే భారతీయ ఆర్థిక మార్కెట్లపై ఇన్వెస్టర్లు విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉన్నదని పిటిషనర్ హెచ్చరించారు.

# రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి చోటు లేదు

-రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి చోటు లేదు
-కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు అదొక ఉదాహరణ : ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :తరంగాలు**
వక్ఫ్ చట్టంపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగంలో ఆ చట్టానికి చోటు లేదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీపై ఆయన ఆరోపణలు చేశారు. రాజ్యాంగ లౌకిక సూత్రాలను ఆ పార్టీ వమ్ము చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 'బుజ్జగింపు రాజకీయాలకు' వక్ఫ్ చట్టం ఒక ఉదాహరణగా ఆయన తెలిపారు. రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి స్థానం లేదని నొక్కి చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించటంపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని.. బీజేపీ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగంలో వక్ఫ్ చట్టం, వక్ఫ్ బోర్డు వంటివి లేవన్నారు. కానీ, ఒక వర్గాన్ని సంతృప్తి పర్చేందుకే కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశంలో వక్ఫ్ చట్టంలో మార్పులకు కేంద్రం యోచిస్తున్నది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమితో పాటు ముస్లిం సంఘాలు కేంద్రం చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఈ చట్టంపై మోడీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మహారాష్ట్రలో అవినీతిరహిత, పారదర్శక పాలనకు ప్రజలు పట్టం కట్టారని మోడీ అన్నారు. ఐక్యంగా ఉంటే, సురక్షితంగా ఉంటామన్న సందేశాన్ని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఇచ్చాయని చెప్పారు. రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదనీ, జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తీసుకొచ్చేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నదని మోడీ తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# 9 రోజులపాటు ప్రజాపాలన విజయోత్సవాలు

(మొదటి తరువాయి)

9 రోజుల పాటు జరిగే సంబరాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కీలక భూమికగా ఉండేలా కార్యాచరణను రూపొందిస్తోంది. ఈ మేరకు శాఖలవారీగా ఒకటో తేదీ నుంచి వరుసగా నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో సమీకృత గురుకుల పాఠశాల సముదాయాల భవనాలకు భూమి పూజ నిర్వహిస్తారు. ఇప్పటికే 28 నియోజకవర్గాల్లో ఈ భవనాల పనులు మొదలయ్యాయి. మరో 26 నియోజకవర్గాల పరిధిలో సమీకృత గురుకులాలలను ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసింది. ప్రజాపాలన విజయోత్సవాల్లో వీటికి శంకుస్థాపన చేయనున్నారు. ఒకటో తేదీ నుంచి 7 వరకు అన్ని గ్రామాల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహిస్తుంది. డిసెంబరు 4న పెద్దపల్లిలో యువతతో విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. గ్రూప్-4 ఉద్యోగాలు సాధించిన వారికి ఈ సభలో నియామకపత్రాలను అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 16 కొత్త నర్సింగ్ కాలేజీలతో పాటు, 28 పారా మెడికల్ కాలేజీలను నెలకొల్పనున్నారు. వీటితో పాటు కొత్తగా 213 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువస్తారు. ట్రాన్స్‌జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు జిల్లాకో ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు వీరిని వాలంటీర్లుగా నియమిస్తారు. అలాగే గోషామహల్‌లో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనానికి భూమి పూజ చేస్తారు. ఆరంఘర్-జూపార్క్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించనున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయిన ఆరు మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ప్రారంభిస్తారు. కేబీఆర్ పార్కు సమీపంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు రూ.826 కోట్ల భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక సమీపంలో దాదాపు 106 స్టాళ్లతో ఇందిరా శక్తి మహిళా బజార్లను ప్రారంభిస్తారు. తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ భవనానికి శంకుస్థాపనతో పాటు అటవీ పర్యాటక శాఖల ఆధ్వర్యంలో సఫారీ థీమ్ పార్క్, బొటానికల్ గార్డెన్లను ప్రారంభిస్తారు. ఘట్‌కేసర్‌లో బాలికలకు ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే పనులు జరుగుతున్న మల్లేపల్లి, మేడ్చల్, నల్లగొండ ఏటీసీలను ప్రారంభిస్తారు. దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల యూనిట్‌ను జాతికి అంకితం చేస్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 237 సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో తరగతులను ప్రారంభిస్తారు. కొత్తగా తలపెట్టిన స్పోర్ట్ యూనివర్సిటీకి భూమి పూజ చేస్తారు. ఐటీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏఐ సిటీ ఏర్పాట్లతో పాటు పలు ఒప్పందాలు చేసుకోనున్నారు. విజయోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కాలేజీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. అన్ని స్థాయిల్లోని విద్యార్థులను ఈ వేడుకల్లో భాగస్వామ్యం చేసేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. శాఖల వారీగా నిర్ణీత ప్రణాళిక ప్రకారం సంబంధిత మంత్రుల సారథ్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు.. మంత్రులతో పాటు ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని అధికారులకు సీఎం పిలుపునిచ్చారు.

# తెలంగాణ విముక్తికి మరో ఉద్యమం

(మొదటి తరువాయి)

తీసుకుని పోరాటాలకు సిద్ధం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ”సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రమైన పరిస్థితి. మళ్లీ ఈ రోజు రాష్ట్రంలో ఆ పరిస్థితులు కనబడుతున్నాయి. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన వాతావరణం. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ ఢిల్లీలోని పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణలో బతుకు అంధకారమైందని రైతులు, ఆటో కార్మికులు, నిర్మాణ రంగంలో ఉండే కూలీలు అట్టడుగు స్థాయి నుంచి సంపన్న వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు” అని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని కొంతమంది బీరాలు పలుకుతున్నారని విమర్శించారు. అలాంటి వారు ఒక సారి చరిత్ర పుటలను తిరగేసి చూడాలని హితవు పలికారు. ”60 ఏండ్ల తెలంగాణ ఉద్యమంపై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేశారు. 2009 నవంబర్ 29న దీక్ష చేపట్టారు. ‘కేసీఆర్ సచ్చుడో%ొ%తెలంగాణ వచ్చుడో’ అన్న మాట దేశ రాజకీయాలను కదిలించింది. ఉద్యమంలో ఉన్న నిర్బంధాలు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి. వాటిని ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి” అని కేటీఆర్ పిలుపు నిచ్చారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రకటించారు. ఈ నెల 29న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల్లో దీక్షా దివస్ ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వాటిని విజయవంతం చేసేందుకు పార్టీలోని సీనియర్ నాయకులకు జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. దీక్షా దివస్ చివరి రోజు డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో కార్యక్రమాన్ని ముగించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.

### నిమ్స్‌లో అన్నదానం

”మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర ఎంతో ఘనమైనది. నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడం జరిగింది. దీక్ష ముగిసే వరకు ఉద్యమానికి కేరాఫ్‌గా నిమ్స్ నిలిచింది. స్వరాష్ట్ర ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన పాత జ్ఞాపకాలను స్ఫూర్తిగా తీసుకుంటూ నవంబర్ 29న నిమ్స్ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాం. రోగులకు పండ్లు, బట్టలు పంచుతాం” అని కేటీఆర్ తెలిపారు.

# నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

(మొదటి తరువాయి)

కమిటీ వేయాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం పార్లమెంట్ అనెక్స్ భవనంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర మంత్రి జెపి నడ్డా, అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్, అనుప్రియా పటేల్ (అప్నాదళ్), సీపీఐ(ఎం) తరఫున ఎంపీ జాన్‌బ్రెట్టాస్, కాంగ్రెస్ నేతలు జైరాం రమేష్, ప్రమోద్ తివారీ, గౌరవ్ గొగొరు, కె. సురేష్, జేడీయూ నేత ఉపేంద్ర కుష్వాహా, కె.ఆర్ సురేష్ రెడ్డి (బీఆర్ఎస్), లావు శ్రీకృష్ణదేవరాయులు (టీడీపీ), వల్లభనేని బాలశౌరి (జనసేన), విజయ సాయిరెడ్డి, మిథున్ రెడ్డి (వైసీపీ), టిఆర్ బాలు, తిరుచ్చి శివ (డీఎంకే), రాం గోపాల్ యాదవ్ (ఎస్పీ), సంజరు సింగ్ (ఆప్), సంతోష్ కుమార్ (సీపీఐ), వైకో (ఎండిఎంకె), సస్మిత్ పాత్ర (బీజేడీ), ఎన్‌కె ప్రేమ్ చంద్రన్ (ఆర్ఎస్పీ) తదితరులు పాల్గొన్నారు. అదానీ గ్రూప్‌పై ఆరోపణలు, మణిపూర్ అల్లర్లు, ఉత్తరప్రదేశ్‌లోని ఉప ఎన్నికల్లో అవకతవకలు, వక్ఫ్‌బిల్లుపై సభలో చర్చకు కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. అలాగే కాలుష్యం, రైలు ప్రమాదాలు వంటి అంశాలపై కూడా చర్చించాలని డిమాండ్ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రమోద్ తివారీ మీడియాకు తెలిపారు. ప్రజా ప్రయోజనాల అంశాలపై చర్చ జరపాలని స్పష్టం చేశామన్నారు. అయితే అన్ని అంశాలపై చర్చకు కేంద్రం సిద్ధంగా ఉందని, సభ సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. కాగా, పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్నాయి. నవంబర్ 26న 75 ఏండ్ల రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంట్రల్ హాల్‌లో సంవిధాన్ సదన్ నిర్వహించనున్నట్టు కేంద్రం వెల్లడించింది. మరోవైపు వక్ఫ్‌సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఈ నెల 29న తన నివేదికను పార్లమెంట్ కు సమర్పించే అవకాశం ఉంది. అలాగే వక్ఫ్‌బిల్లుతో సహా మొత్తం 16 బిల్లులను ఆమోదించుకునేందుకు జాబితా చేసింది.

పార్టీ ఫిరాయింపుల నిరోధక బిల్లు తీసుకురావాలి :కెఆర్ సురేష్ రెడ్డి (బీఆర్ఎస్)

ప్రభుత్వం తెచ్చే 16 బిల్లులతో పాటు ”పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సవరణ బిల్లు”ను కూడా తీసుకురావాలని బీఆర్ఎస్ ఎంపీ కెఆర్ సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం అఖిల పక్ష సమాశానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులే కాదు, ప్రయివేట్ మెంబర్ బిల్లులపై కూడా పార్లమెంట్ లో సమగ్రంగా చర్చ జరగాలని కోరారు. కోర్టులపై ఇప్పటికే కేసుల ఒత్తిడి ఎక్కువగా ఉందని, పార్లమెంట్ పరిధిలోని అంశాలను కోర్టులకు తీసుకువెళ్లకుండా చట్టసభల్లోనే పరిష్కరించాలని కోరారు. ”వక్ఫ్ చట్ట సవరణ బిల్లు మైనారిటీలకు వ్యతిరేకంగా ఉంటే తాము వ్యతిరేకిస్తామని అన్నారు. సమాజంలో విభజన, విభేదాలకు దారితీసే చర్యలను తాము సమర్థించమని పేర్కొన్నారు. విభజన చట్టం హామీలు పదేండ్లయినా పూర్తిగా అమలు కాలేదని, కాబట్టి ఇందులో సవరణలు చేస్తూ బిల్లు తీసుకురావాలని అన్నారు. సేకరణ చట్టానికి వ్యతిరేకంగా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ”గిరిజన-ఆదివాసీ, దళితుల” భూములను సేకరిస్తోందని విమర్శించారు. ఈ అంశాలన్నింటినీ పార్లమెంటులో ప్రస్తావిస్తామని, చర్చకు పట్టుపడతామని అన్నారు.

లేటరల్ ఎంట్రీ ఉద్యోగాల భర్తీపై పార్లమెంటరీ కమిటీ

లేటరల్ ఎంట్రీతో ఉద్యోగాల భర్తీ సమస్యను పరిశీలించడానికి పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ శాఖల్లోని కీలక పోస్టుల భర్తీకి సంబంధించి ఈ ఏడాది ప్రారంభంలో రాజకీయ దుమారం రేపిన అంశాన్ని పార్లమెంటరీ కమిటీ పరిశీలించనుంది. లోక్‌సభ సెక్రెటేరియట్ వెల్లడించిన వివరాల ప్రకారం 2024-25లో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, లా అండ్ జస్టిస్‌పై డిపార్ట్‌మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎంపిక చేసిన సబ్జెక్టులలో సివిల్ సర్వీసెస్‌లో లేటరల్ ఎంట్రీ ఒకటి ఉంది. ఈ ఏడాది ఆగస్టులో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీపీఎస్సీ) కాంట్రాక్ట్ ప్రాతిపదికన లేటరల్ ఎంట్రీ మోడ్ ద్వారా భర్తీ చేయడానికి 45 పోస్టులను (10 జాయింట్ సెక్రెటరీలు, 35 డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రెటరీల) ప్రకటన చేసింది. ఈ ప్రకటన ప్రతిపక్షాలతో పాటు లోక్ జనశక్తి పార్టీ (జేఎల్‌పీ), జేడీయూ వంటి ఎన్‌డీఏ మిత్రపక్షాల నుండి వ్యతిరేకత వ్యక్తం అయింది. సీపీఐ(ఎం)తో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్‌జేడీ తేజస్వీ యాదవ్‌లతో సహా పలువురు నాయకులు షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ), ఓబీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని ధ్వజమెత్తారు. దీంతో ప్రభుత్వం తన ప్రకటనను రద్దు చేయాలని యూపీపీఎస్సీని కోరింది. బ్యూరోక్రాట్‌లు సాధారణంగా సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ ప్రాసెస్ ద్వారా రిక్రూట్ చేయబడతారు. అయితే లేటరల్ ఎంట్రీ నియామకాలకు రిజర్వేషన్ కోటా వర్తించదు. ఇప్పటివరకు, 63 నియామకాలు లేటరల్ ఎంట్రీ ద్వారా జరిగాయి. వాటిలో 35 నియామకాలు ప్రయివేట్ రంగం నుంచి ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ప్రస్తుతం 57 మంది అధికారులు మంత్రిత్వ శాఖలు/విభాగాల్లో పదవుల్లో ఉన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2018లో ఈ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు.

## 28న హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం

(మొదటి తరువాయి)

కొనసాగాలని కోరారు. హేమంత్ సోరెన్ వెంట జార?ండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్ మీర్, ఆర్‌జెడి నాయకులు జయ ప్రకాశ్ నారాయణ యాదవ్ ఉన్నారు. గవర్నర్‌తో భేటీ తరువాత మీడియాతో హేమంత్ సోరెన్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గవర్నర్ తమను ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ నెల 28న కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుందని తెలిపారు. ఆయనతోపాటు 12 మంది వరకూ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారని సమాచారం. లెజిస్లేటివ్ పార్టీ నేతగా హేమంత్ సోరెన్ ఎన్నిక రాజ్‌భవన్‌కు వెళ్లేముందు హేమంత్ సోరెన్ తన అధికారిక నివాసంలో జెఎంఎం ఎమ్మెల్యేలతోపాటు ఇండియా వేదిక ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జెఎంఎం లెజిస్లేటివ్ పార్టీ నాయకుడిగానూ, ఇండియా వేదిక సిఎం అభ్యర్థిగాను హేమంత్ సోరెన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం తరువాత రాజ్‌భవన్‌కు ఇండియా వేదిక నాయకులతో కలిసి హేమంత్ సోరెన్ వెళ్లారు. తనకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు అందజేశారు. రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఇండియా వేదిక 56 స్థానాల్లో విజయం సాధించింది. ఎన్‌డిఎ 24 స్థానాలకే పరిమితమైంది. జెఎల్‌కెం ఒక స్థానంలో గెలుపొందింది.

## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

(మొదటి తరువాయి)

చేస్తున్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏండ్ల క్రితం క ృష్ణకాంత్ పార్కుగా మార్చారు. క ష్ణకాంత్ పార్క్‌కు మా ఇంటికి మధ్య వేలాది ఇండ్లు ఉన్నాయి. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే బఫర్ జోన్‌పరిధిలోకి రావు. మా ఇల్లు చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంది” అని తెలిపారు.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి తరువాయి)

మంత్రివర్గ విస్తరణతో పాటు పెండింగ్‌లో ఉన్న కార్పొరేషన్ పదవుల భర్తీపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్ర నేతలు సోనియా ఇతర ముఖ్య నేతలను కలిసి సీఎం ఆహ్వానించనున్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్టు తెలుస్తోంది. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా కూతురు వివాహానికి హజరు కానున్నారు.

## ఏపీలో బలపడిన అల్పపీడనం

(మొదటి తరువాయి)

తమిళనాడు- శ్రీలంక తీరాల వైపు వెళ్లే అవకాశం ఉందన్నారు. వాయుగుండం ప్రభావంతో ఈ నెల 27 నుంచి 30 వరకు కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతుల పంట పొలాల్లో నిలిచిన అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు / చెట్లు పడిపోకుండా నిలబడేందుకు కర్రలతో సపోర్టు అందించాలని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## డేటా ఎంట్రీ కీలకమైనది

(మొదటి తరువాయి)



ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాల్లో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ప్రత్యేక దృష్టికి సాధించిందని చెప్పారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం, జీహెచ్‌ఎంసీ కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి
# ఆహారం ముఖ్య భూమిక






















## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ ప్రతినిధి,24 నవంబర్ (తరంగాలు):** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తీసుకునే ఆహారం ముఖ్య భూమిక పోషిస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా అన్నారు. పీఎం ఫోషన్ అభియాన్ లో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి అద్వర్యంలో జిల్లా స్థాయిలో మధ్యాహ్న భోజన వంటవారికి "వంటల పోటీలు" ఆదివారం గీసుగొండ మండలంలోని వంచనగిరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో పౌష్టిక ఆహారం అందించేందుకు వంటవారు సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటచేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు సరైన పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంచనగిరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో వంటగదిని,వంట సరుకులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదే విదంగా విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటె సంకోచించకుండా పై అధికారులకు తెలియ చేయాలన్నారు. జిల్లాలోని 13 మండలాల నుండి విచ్చేసిన వంటవారు వండిన వంటలను రుచి చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు. రుచికరంగా వంట చేసిన వారిలో మొదటి బహుమతి ఖానాపూర్ మండలానికి చెందిన సుశీలకు, రెండవ బహుమతి గీసుగొండ మండలానికి చెందిన రేణుకకుబీ మూడవ బహుమతి నల్లబెల్లి మండలానికి చెందిన స్వప్నకు లభించింది. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ న్యూట్రిషనిస్ట్ డా. శ్రీలత, ప్రధానోపాధ్యాయులు నర్సింహా చార్యులు వ్యవహరించినఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్ అధ్యక్షత వహించగా,ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్,డిసిఈబి సెక్రటరీ కృష్ణమూర్తి, స్థానికి స్పెషల్ ఆఫీసర్ హిమబిందు, నిరంజన్ రెడ్డి వివిధ మండలాల నుండి మండల విద్యాదికారులు పాల్గొనున్నారు.

**–చదువుతోనే సమాజంలో గౌరవం**

చదువుతోనే,సమాజంలో గౌరవం లభిస్తుందని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వంచనగిరి కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని,సంగేమ్‌లోని గిరిజన బాలుర వసతి గృహాన్ని,కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. వసతి గృహాల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలోని ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది





-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

-డోర్ లాక్,వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉపముఖ్యమంత్రి





**వరంగల్ ప్రతినిధి,నవంబర్24(తరంగాలు):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని,సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర్లు తో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్,ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధీకరించుకోవాలని,వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు.కొన్ని వసతి గృహాల్లో,రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఆయా పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకు సంబంధిత జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్,కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్,అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూజిల్లాలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన సమాచారాన్ని ఎన్యుమారెటర్లు స్వయంగా డేటా ఎంట్రీ ఆపరెటర్ల వద్ద ఉండి స్వయంగా ఎంట్రీ చేయించాలని,ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చేయించాలని ఏదైనా తేడా వచ్చినట్లు అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో స్టిక్కరింగ్ వేసి సర్వేకు వచ్చిన సమయంలో ఏదేని కారణాలచే ఇంటి సర్వేకు రాలేదు అని భావించిన వారు ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీని సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష లో సీపీఓ గోవింద రాజన్, జడ్పీ సీఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట,24 నవంబర్ (తరంగాలు):** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు కుమారుడు వంశీకృష్ణ -కావ్య ల వివాహ రిసెప్షన్ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిండెంట్స్ సిద్దెన రమేష్,తప్పేట రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్,బ్లాక్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమిరోద్దీన్,గ్రామ పార్టీ అధ్యక్షులు కంచ ప్రభాకర్,సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు,భోజెర్వు మాజీ ఉప సర్పంచ్ కుసుమ సతీష్,అమృతండా గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ అబ్బులు,ధర్మతండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య శంకర్,కుండే భద్రయ్య,వార్డ్ మెంబెర్ మేడి సంతోష్,మండల రవి, అబ్బదాసి సధాకర్, కన్నం సందీప్,మండల యూత్ నాయకులు వినోద్,ఉప్పరి కొమురయ్య,బోడ రవి,భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోక్స్ కోర్టు స్పెషల్ ప్రాసిక్యూటర్ ను సన్మానించిన విద్యార్థి,యువజన సంఘాలు



**చెన్నూర్, నవంబర్ 24. (తరంగాలు):** మంచిర్యాల జిల్లాలోని ఫాక్స్ కోర్టు స్పెషల్ పబ్లిక్ పాసిక్యూటర్ గా నియమితులైన ఆగుదారి రాంబాబు గారిని సన్మానించిన నేతకాని మాహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు అనపర్తి యువరాజు మరియు నేతకాని యువజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్ నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూమిడి గోపాల్, నేతకాని రాష్ట్ర నాయకులు రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జల్లి జామా మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి సహకారం



**చెన్నారావుపేట,24నవంబర్ (తరంగాలు):** జల్లి గ్రామ జామా మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిధులు కేటాయించారు.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు,ముస్లిం మైనారిటీలు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీల విజ్ఞప్తి మేరకు జల్లి గ్రామంలో ఉన్న మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించారు.ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, ఉపాధ్యక్షులు యాకూబ్ పాషా,ప్రధాన కార్యదర్శి అంకూస్,కోశాధికారి యాకూబ్ పాషా,సహాయ కార్యదర్శి యాకూబ్,సభ్యులు ఇస్మాయిల్, నసీరోద్దిన్,సాహబెల్లి,రఫీ,విజేందర్,అంబాల రంజిత్,ఇరుకుల శ్రీనివాస్ లతోపాటు సుమారు 50 మంది ఉన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పారానంది సుకుమారి



**జఫర్గడ్ నవంబర్ 24 (తరంగాలు ):** సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన పారానంది సుకుమారి రాయపర్తి సోషల్ వెల్ఫేర్ స్కూల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, చత్తీస్గడ్ లో జరిగే 68వ ఎస్.డి.ఎఫ్ జాతీయ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోటీలు ఈనెల 23 నుండి 30 వరకు జరుగు అండర్ 14 బాల బాలికల తెలంగాణ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ ఎన్.వరలక్ష్మి తెలిపి క్రీడాకారులను అభినందించారు. జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను అభినందించారు.

# మైలార్ గూడెం చెరువులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు






**ఆలేరు ఆర్సీ, నవంబరు 24(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మైలర్ గూడెం గ్రామంలోని చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత కొద్దిరోజులుగా జలయజ్ఞంలో భాగంగా ఆలేరు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో ఉన్న చెరువులను గోదావరి జలాలతో నింపుతున్న నేపథ్యంలో ఆదివారం రోజు యాదగిగుట్ట మండలంలోని మైలర్ గూడెం గ్రామ చెరువు నిండి అలుగు పారుతుండటంతో గ్రామస్థులతో, రైతులతో కలసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం 3వ జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

-సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం



**ఆలేరు ఆర్సీ,నవంబరు 24(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అధ్యయనం చేయడంతో పాటు మహాసభ జయప్రదం కోసం కరపత్రాలు విడుదల చేసి విరాళాలను సేకరించాలని ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ డిసెంబరు నెలలో జరిగే సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ బహిరంగ సభకు పట్టణంలోని కార్మికులు పేదలు సిపిఎం సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా 16 మరియు 17న సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజల నుండి విరాళాలను సేకరించాలని ఇంటింటికి తిరిగినప్పుడు ప్రజలు తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకురావాలని భవిష్యత్తులో సిపిఎం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని ఆ పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లేశం, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, నవంబరు 24(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలంలో పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.వారు ఆదివారం రోజు పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బోనంకూర మల్లేష్ తండ్రి వెంకయ్యకి ఇటీవల ఆపరేషన్ అవ్వగా వారిని మరియు మసిరెడ్డిపల్లి గ్రామంలో భాషాను,మండల కేంద్రంలో పత్రిక విలేకరుల తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఇటివల ఆనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్స్ కు నిధులు మంజూరు



**జఫర్గడ్ నవంబర్ 24(తరంగాలు):** మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా ఎస్ డి ఎఫ్ నిధుల నుండి గౌడ సంఘం కమిటీ హాల్ భవనానికి 10 లక్షల రూపాయల సాంక్షన్ ప్రొసీడింగ్ కాపీని రఘునాథపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామికి అందించడం జరిగింది. అట్లాగే ముదిరాజ్ కమిటీ హాల్ భవనానికి మిగులు పని కొరకు ఐదు లక్షల రూపాయలు శాంక్షన్ ప్రొసీడింగ్ కాపీని మట్టపల్లి బుచ్చయ్య అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జనగాం జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం కుమార్ స్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మట్టపల్లి బుచ్చయ్య, గౌడ సంఘం కార్యదర్శి కోల సమ్మయ్య, డీలర్ నారాయణ,తాళ్లపల్లి యాదగిరి,తాళ్లపల్లి పరమేష్,కారోబార్ జక్కు బిక్షపతి,జక్కు యాదగిరి, కోల సంపత్, గడ్డం రాజశేఖర్,డాక్టర్ శ్రీనివాస్ ఎడ్ల, రామచంద్ర, ఎడ్ల తిమోతి,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**-మాలల సింహ ఘర్జన సభను విజయవంతం చేయాలని నాయకుల పిలుపు**



**చెన్నూర్, నవంబర్ 24. (తరంగాలు):** హైదరాబాద్ ఫేరేడ్ గ్రౌండ్లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిస్తూ, హాలో మాల చలో హైదరాబాద్ వాల్ పోస్టరును ఆదివారం రోజున చెన్నూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా 30 లక్షల జనాభా మాలలు ఉన్నారని, రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న మాలలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని, రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగి ఉన్నది మాలలే అని మాలల ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం లక్షలాది మందితో సభ ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో సభలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాలలు భారీగా స్పందించి స్వచ్ఛందంగా తరలివచ్చి వాళ్ళ సత్తాను చాటారని, అదేవిధంగా డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన సభకు స్వచ్ఛందంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా లక్షలదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, చెన్నూర్, కోటపల్లి మండల మాల మహానాడు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి





**-కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేపించి పద్మశాలీ అని రాయాలి**

**-కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు పద్మశాలీలకు సంక్షేమ పథకాలు అందించాలి**

**-కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమంలో ఈగ మల్లేశం**

**వరంగల్ ప్రతినిధి ,24నవంబర్,(తరంగాలు):** వరంగల్ మహానగరంలోని ఖిలా వరంగల్ గ్రౌండ్ లో ఆదివారం కార్తీక మాస వన భోజనాల కార్యక్రమం పద్మశాలీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కానీ,ప్రస్తుత ప్రభుత్వం కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కులాల మీద రాజకీయాలు నడుస్తున్నటువంటి తీరు చూస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పద్మశాలీలకు రావలసిన సంక్షేమ ఫలాలు అందించడం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే అనే పేరు మీద సర్వే జరుపుతున్నందున మీరంతా సమగ్ర సర్వేకు



సహకరించి మీ కుటుంబంలో ఉన్నటువంటి సభ్యుల పేర్లు నమోదు చేస్తూ తప్పనిసరిగా పద్మశాలీలు అని విధిగా రాయాలని సూచించారు.ఏ కులానికైనా జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఈ ప్రభుత్వాలు అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలు వెనుక పడటానికి కారణం మన జనాభాను మనం నిరూపించుకోకపోవడమేనని తెలిపారు.సమగ్ర సర్వేను ఉపయోగించుకొని తప్పనిసరిగా విధిగా పద్మశాలీ అని రాయాలని కోరారు.కొన్ని కులాలు కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితంగా ఉన్నాయి. కానీ భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్న ఏకైక కులం పద్మశాలీ కులం అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీ కులస్తులకు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన తమకు అత్యధిక సీట్లు కేటాయించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమకు రావలసిన సంక్షేమ పథకాలకు కూడా సింహ భాగం కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఎప్పుడు లేని విధంగా నేడు పద్మశాలీల సంఘటితాన్ని చూస్తే చాలా సంతోషంగా ఉందని,ఇదే స్ఫూర్తితో మునుముందుకు పోవాలని ఆశించారు. ముఖ్యంగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఈగ మల్లేశం శాలువా కప్పి, మెమెంటో అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం,ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ వద్నాల నరేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, అర్బన్ అధ్యక్షులు కుసుమ సతీష్,జిల్లా యూత్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు,జిల్లా నాయకులు రామ బాబురావు,మార్గం ఎల్లయ్య,డిఎన్ మూర్తి, చిప్ప వెంకటేశ్వర్లు, పాసికంటి రమేష్,పోతన వెంకటేశ్వర్లు, తుమ్మ రమేష్, సురేందర్, సూర్యనారాయణ, రాజు, వివిధ హోదాలలో ఉన్న పద్మశాలీలు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పల్లె పల్లెకు చేరిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు

**-తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్**



**చెన్నారావుపేట,24నవంబర్(తరంగాలు):** కాంగ్రెస్ ప్రజా పాలనలో పల్లె పల్లెకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేరాయని,నేడు ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ అన్నారు.ఆదివారం చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయిని పహాడ్,పాపయ్యపేట, భోజెర్వు గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళాయాత్ర చేరుకొని పాలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు సుమన్ తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ,సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజపాలన కళాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా పాలనలో పల్లె పల్లెకు గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల పంట రుణాలు రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేసిందని,రైతును రాజును చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండదండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు. పేద విద్యార్థులకు విద్యనందించడం కోసం సమీకృత రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించి,గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని అన్నారు.ఆరోగ్యశ్రీని పది లక్షల రూపాయలకు పెంచి పేదవారికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దిందని అన్నారు. దూర ప్రయాణాలు చేసే మహిళ లోకానికి అందరిని కూడా బస్ చార్జీల భారం ఉండకూడదని ఫ్రీ బస్సు ప్రయాణం మహిళలు చేసే విధంగా మహాలక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ప్రభుత్వం అందించే ఇంత మంచి సంక్షేమ పథకాలను ప్రజలంతా కూడా ఆదరించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాకారులు యోచన,తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు,బరిగల రవీందర్, తాళ్లపెల్లి అశోక్,మహిళా సంఘాలు,గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పది కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ ఫినిష్ చేసి మెడల్ సాధించిన జయరాజ్



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 24 (తరంగాలు)** వరంగల్ హిస్టారికల్ రన్ అండ్ రైడ్, కే ఎన్ ఆర్ సైక్లింగ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పది కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ ఛాలెంజ్ కంపిటేషన్ లో మడికొండ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పాల్గొని ఫినిష్ చేసినందుకు గాను పార్టిసిపేషన్ సర్టిఫికెట్ తో మెడల్ పొందారు. ఈ సంధర్భంగా మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తున్న జయరాజ్ మాట్లాడుతూ పది కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ ఛాలెంజ్ లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## ఇసుక మాఫియాకు పోలీసువారి హెచ్చరిక

**మధిర పట్టణ ఎస్సై ఎన్.సంధ్య**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మధిరలో ఏదేచిగా అక్రమ ఇసుక రవాణా జరుగుతా ఉంది. ఎస్సై సంధ్య అక్రమ ఇసుక రవాణా దారులను పోలీస్ స్టేషన్ కు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిని తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసి లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని మధిర పట్టణ ఎస్ఐ ఎన్ సంధ్య వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటి నుండి అక్రమ ఇసుక రవాణా జరిగితే తప్పకుండా తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేస్తానని అన్నారు.

# ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

**-వర్గీకరణను అడ్డుకునే ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదు**

**-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్**



**వర్ధన్నపేట,24నవంబర్,(తరంగాలు):** ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య లు ప్రశ్నించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఆగస్టు 1న తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో కొంతమంది ఏబిసిడి వర్గీకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని చేపడుతూ మాల మాదిగల మధ్య చిచ్చులు పెడుతున్నారని అన్నారు. స్వయంగా అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దాన్ని అడ్డుకోవాలని చూస్తున్నా మరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని హెచ్చరించకుండా సస్పెండ్ చేయకుండా ఉండడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాదని ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని కనీసం కూడా హెచ్చరించకపోవడం ఆందోళనగా ఉందన్నారు.ఏది ఏమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలని, రాష్ట్రంలో ఉన్న మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.కాదని మాలలు చేసే ఒత్తిడిలో మాదిగలకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో మాదిగల చేతిలో వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నష్టపోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, టీఎంఆర్పిఎస్ నాయకులు మరుపట్ల అంజయ్య, మాస్ నాయకులు మారపల్లి ఎల్లయ్య, చంద్రమౌళి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మామిండ్ల చంద్రయ్య,తూల్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్య వన సమారాధన.



**పాలేరు ఆర్సీ. 24 నవంబర్ (తరంగాలు ),** కూసుమంచి మండల కేంద్రంలో గల మామిడి తోట లో ఆదివారం ఘనంగా ఆర్యవైశ్య వనసమారాధన జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య సోదరులు తమ కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారి కుటుంబాలతో కలిసి కార్తీకమాసం లో ఎంతో విశిష్టత కలిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో సుమారు 100జంటలకు పైగా వ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు ఉసిరి చెట్టుకింద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.వన సమారాధన లో పాల్గొన్న వారంతా కార్తీక వన భోజనాల్లో పాల్గొన్నారు.ఐక్యత తో సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా తమ కుటుంబాలు పిల్లలు,బంధుమిత్రులతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వేముల.శ్రీను, సంఘ పెద్దలు బుర్లే.నరసింహారావు,అర్వపల్లి.సత్యనారాయణ,బోనగిరి. రాజేంద్రప్రసాద్, బోనగిరినరసింహరావు,రేపాల.శ్యాంసుందర్, రేపాల.శ్రీను, సిరంగి.వంశీ నెలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ బోనగిరి.రాజేష్,చౌడవరపు కృష్ణారావు,పలు గ్రామాల ఆర్యవైశ్య సంఘ పెద్దలు మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్య కుటుంబాలు పాల్గొన్నాయి.

# స్వామి వివేకానందుడి విగ్రహ పరిశీలన



**ఓ-పూలమాల వేసి నివాళులర్పించిన వీ హెచ్ పీ నేతలు**

**-విగ్రహానికి ఎలాంటి ఆటంకాలు కలిగించొద్దని డిమాండ్**



**చెన్నారావుపేట,24నవంబర్(తరంగాలు):** చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్ సమీపంలోని స్వామి వివేకానందుడి విగ్రహాన్ని విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి,నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్,కార్యదర్శి వేల్పుల శ్రీధర్,సహ కార్యదర్శి ముసుకు రాజేందర్ లు ఆదివారం పరిశీలించారు. వివేకానందుడి విగ్రహ ప్రాంగణ పరిసరాలను వీ హెచ్ పీ నేతలు శుభ్రం చేశారు.విగ్రహాన్ని కడిగి పూలమాలవేసి నివాళులర్పించారు.స్వామి వివేకానందుడి విగ్రహాన్ని తొలగించాలని చెన్నారావుపేటలోని పార్వతీ పరమేశ్వర రైస్ మిల్ యజమాని కొమురవెల్లి సాత్విక్ గుప్తా చేస్తున్న ప్రయత్నాలపై విశ్వహిందూ పరిషత్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానందుడి విగ్రహం చెన్నారావుపేటలో నెలకొల్పటం గర్వ కారణమని అన్నారు.నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగకుండా,ఆర్టీసీ\ బస్టాండు పక్కన ఉన్న వివేకానందుని విగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు.ఎవరైనా దుష్టశక్తులు విగ్రహాన్ని ముట్టుకునే ప్రయత్నం చేస్తే విశ్వహిందూ పరిషత్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వివేకానందుడి విగ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత చెన్నారావుపేట ప్రజలపై ఉందని మల్యాల రవి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్,ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ననుమాస కర్ణాకర్,కార్యదర్శులు దొంతి సంతోష్, తాళ్లపల్లి రమేష్,ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, హంస సాంబయ్య,గొడిశాల మల్లయ్య, కాలె రాములు, వనపర్తి మల్లయ్య,మండ రంజిత్, కొత్త ఉపేందర్,సిద్ధ ఉపేందర్,దొనికల వీర భాస్కర్, నాంపల్లి రాజు,తాడిపత్రి ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం శ్రీ శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


**నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**ఆలేరు ఆర్సీ, నవంబరు 24(తరంగాలు) :** ఖమ్మంలోని బైపాస్ రోడ్డులో గల శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఖమ్మం కురుమ కుల సోదరుల ఆహ్వానం మేరకు శ్రీ బీరప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం కురుమ కుల సోదరులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ఆవరణంలో మొక్కలు నాటారు. కురుమ కుల సోదరులు ఉద్యోగ, రాజకీయ,ఆర్థికంగా ఎదగాలని ఐక్యమత్యంగా ఉంటే అన్ని సాధ్యం అవుతాయని బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. బీరప్ప స్వామి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

# యాచకునికి దుప్పట్లు అందజేత...



**కేసముద్రం, నవంబర్ 24, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న యాచకునికి గిరిజన బాలికల గురుకుల కళాశాల చైర్మన్ బొట్టు రమేష్ ఆదివారం నాడు దుప్పట్లను అందజేశారు.ఈ సందర్భంగా యాచకునికి ప్రతిరోజు ఉదయం అల్పాహారం జీవితాంతం అందజేస్తానని తెలిపారు.చలి తీవ్రత ఎక్కువ ఉండటంతో ఇబ్బంది పడుతున్న యాచకున్ని చూసి చలించిపోయి చలి నుంచి రక్షణగా ఉండేందుకు దుప్పట్లను అందజేశారు..వీరి మానవతా దృక్పథానికి పలువురు.అభినందించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు మేకల వీరన్న యాదవ్ చేయూత



**కేసముద్రం,నవంబర్ 24, (తరంగాలు)** కేసముద్రం విలేజిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎస్.కె మహమూద్ కుటుంబ సభ్యులకు టి పి సి సి ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఒక క్వింటా బియ్యం ఇవ్వటంతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆర్థిక సాయం గా 8 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెర శాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్ ,మండల ఓబీసీ ప్రెసిడెంట్ చిట్ల సంపత్, కార్యవర్గ సభ్యుడు బైరు వెంకన్న, బోళ్లకట్టయ్య బుర్ర ధర్మారెడ్డి, ఎలపాటి యాకూబ్ రెడ్డి, బోళ్ల అశోక్ ,పెండ్యాల లక్ష్మణ్ ,బండి సత్యం ,పెద్ద బోయిన ఎల్లయ్య ,పందుల సారయ్య ,వెన్ను ఎల్లయ్య, కీర్తి కొమురయ్య, ఎస్కే యాకుబి, బన్నీ, ఆకాష్, చిట్టే శ్రీనివాస్, దేవదానం ,ఎండి యాకుబ్బి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేటీఆర్ మహబూబాద్ పర్యటన

**-పోచంపల్లి కమాన్ వద్ద స్వాగతం పలుకుదాం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



**ఆలేరు ఆర్సీ, నవంబరు 24(తరంగాలు):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మహబూబాద్ పర్యటన నిమిత్తం నేడు ఉదయం 8 గంటలకు పోచంపల్లి కమాన్ దగ్గర యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మనమందరము వారికి స్వాగతం పలుకుదాం అందరు తప్పక రాగలరని పిలుపు ఇచ్చిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.

# టాక్సీ డ్రైవర్స్,ఓనర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..



**కేసముద్రం, నవంబర్ 24, (తరంగాలు)**
కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి గ్రామానికి చెందినయూనియన్ సభ్యులు ఓరుగంటి సూరయ్య ఇనుగుర్తి గత కొద్ది రోజులకిందట.వేములవాడ కిరాయికి వెల్లి అక్కడ పార్కింగ్లో తన సొంత కార్లు పార్కింగ్లో ఆకాల మరణం చెందారు.తోటి యూనియన్ సభ్యులకి కేసముద్రం మండల యువజన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది.31,500/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలుముల మహేష్ ఉపాధ్యక్షులు,పింగిలి సంతోష్,కార్యదర్శి నాగోల్ మీరా,కోశాధికారి నరసయ్య మరియు కార్యవర్గ సభ్యులు చిరుత వెంకటేశ్వర్లు, చాపల మదు, నాగుల్ పాషా, గణేష్ ,సభ్యులు అనిల్, రాజేష్, సన్నీ, అభిలాష్, సంతోష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్ధన మందిరాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి వితరణ





**పాలేరు ఆర్సీ:24 నవంబర్ (తరంగాలు):**
పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని పలు ప్రార్ధన మందిరాల నిర్మాణానికి రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విరాళాలు అందజేశారు. భైరవునిపల్లి గ్రామంలో కాటమయ్య దేవాలయానికి. రూ.రెండు లక్షలు,బంగారు మైసమ్మ దేవాలయానికి రూ.50వేలు, గువ్వలగూడెం గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయానికి రూ.50వేలు, మసీదు నిర్మాణానికి రూ.50వేలను అందించారు.అదే విధంగా నేలకొండపల్లి గ్రామంలోని కాటమయ్య ఆలయానికి రూ. లక్ష,మంగాపురం తండా సేవాలాల్ గుడికి రూ.లక్షను అందజేశారు.ఈ మొత్తాన్ని మంత్రి పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో ఆయా ప్రార్ధన మందిరాల కమిటీ బాధ్యులకు, నాయకులకు అందజేశారు.

# రైతు మహా ధర్నాను విజయవంతం చేయండి.

**-గిరిజనుల పై కేసులు ఎత్తివేయాలి.**

**-బిఆర్ఎస్ సోషల్ మీడియా కేసముద్రం అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్**



**కేసముద్రం, నవంబర్ 24, (తరంగాలు)**
మహబూబాబాద్ గడ్డమీద జగబోవు రైతు మహా ధర్నాకు ముఖ్య అధితిగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పారీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వస్తున్న సందర్భంగా కేసముద్రం మండలం నుండి అన్ని గ్రామాల్లో ఉన్న రైతులు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ,గిరిజన నాయకులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..లగచర్ల ఘటనలో లంబాడీల పై పెట్టిన కేసులను ఎత్తివేసి జైలు నుంచి తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు తరుణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫార్మా కంపెనీల పేరుతో ప్రభుత్వం అన్యాయంగా లంబాడీల భూములను గుంచుకొని ఎదిరిస్తే నిర్బంధించడం దారుణమన్నారు.గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడీలపై అణచివేత ధోరణి ప్రదర్శించడం తగదన్నారు.

# విధి ఆడిన వింత నాటకంలో పోరాడి ఓడిన సంజీవులు.

**-మాజీ సర్పంచ్ మృతితో శోక సముద్రంలో సుబ్లేడ్ గ్రామం.**

**-పోలేపొంగు సంజీవులు అవయవాలు దానం.**

**-అంత్యక్రియలకు వేలాదిగా తరలివచ్చిన అభిమానులు.**





**పాలేరు ఆర్సీ . 24 నవంబర్ (తరంగాలు).**
మానవ జీవితంలో జీవన మరణాలు సహజమైన కొందరి మరణం ఎన్నో హృదయాలను కల్చివేస్తుంది . ఆయన జీవన పయనం లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కులమతాలకు అతీతంగా ఎంతోమంది ప్రేమ అభిమానాలను సంపాదించింది తిరుమలాయపాలెం మండలంలోని.సుబ్లేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పోలే పొంగు సంజీవులు (57) అకాల మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం సంజీవులు గత 20 తేదీ బుధవారం రోజున ఖమ్మం వెళ్లి వస్తుండగా తిరుమలాయపాలెం పెట్రోల్ బంక్ వద్ద రాత్రి 8:30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా అపస్మారక స్థితిలో ఉన్న సంజీవులను స్థానికులు చికిత్స నిమిత్తం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి శస్త్ర చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచాడు. పోలేపొంగు సంజీవులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అంకితభావంతో పార్టీ ఎదుగుదలకు అదే గ్రామానికి చెందిన రామసహాయం నరేష్ రెడ్డితో ఆయన రాజకీయ జీవితం నడిచింది. మొదట ఎంపీటీసీగా, సర్పంచ్ గా, పోటీ చేయగా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చూడగా 2019 లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సంజీవులు విజయం సాధించారు. అప్పటినుండి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారు ఎంతోమంది ప్రేమ అభిమానాలను సంపాదించుకున్న సంజీవులు కుటుంబ నేపథ్యం ఒక ఆదర్శ కుటుంబం దళిత కుటుంబంలో పుట్టిన గ్రామంలో మండలంలో కులమతాలకు అతీతంగా ఆయన స్నేహంగా ప్రేమగా అందరితో కలివిడిగా ఉండేవారు. విధి ఆయన జీవితాన్ని ఇంతగా పరీక్షించింది .ఆరు సంవత్సరాల క్రితం నవంబర్ నెలలో సంజీవులు భార్య వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా అదే నెలలో సంజీవులు రోడ్డు ప్రమాదాలు మృతి చెందటం ఎంతో మంది హృదయాలను కల్చివేసింది సంజీవులు కి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు రాజీవ్ ,చిన్న కుమారుడు సాయి, ఇటీవలనే పెద్ద కుమారుడి వివాహం ఎంతో ఘనంగా నిర్వహించారు. సంజీవులు మృతితో సుబ్లేడు గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి. సంజీవులు మృతదేహంపై స్థానిక నాయకులు రామసాయం నరేష్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, మాజీ సర్పంచులు వంచర్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు కన్వీనర్ మధు, స్థానిక సుబ్లేడు డాక్టర్ వసుంధర, ఎంతోమంది రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మొదట ఆయన మృతదేహం వాహనం ముందు సుబ్లేడ్ గ్రామానికి చెందిన యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం గ్రామంలో వేలాది మంది అభిమానుల మధ్య అంత్యక్రియలు జరిగాయి.సంజీవులు మృతిలో సైతం పలువురికి ఆదర్శంగా నిలిచారు ఆయన మృతి చెందిన తర్వాత అవయవ దానం చేసి కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు..

# మాజీ ఎమ్మెల్యే హయాంలో మంజూరైన నిధులతో పనులు ప్రారంభించాలి

**-1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 24(తరంగాలు):**
మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హయాంలో మంజూరు అయిన 40కోట్ల రూపాయల నిధులతో పనులను వెంటనే ప్రారంభించాలని 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం అన్నారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన టియుఎఫ్ఐడిసి నిధుల నుండి 1వ వార్డుకు 1 కోటి 60 లక్షల రూపాయలు కేటాయించగా కుక్కల శ్రీనివాస్ ఇంటి నుండి చెకొండ పాండు ఇంటి వరకు సిసి రోడ్డు,సైడ్ డ్రైనేజీ 15 లక్షల రూపాయలతో మంజూరి చేయించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా 1వ వార్డు లోని టియుఎఫ్ఐడిసి పనులు ఎస్సీ రిజర్వేషన్ అయినందున ఎవరు టెండరు వెయ్యడానికి ముందుకు రాకపోవడంతో మంద ప్రసాద్ అనే వ్యక్తితో టెండర్ డబ్బులు తానే ఇచ్చి టెండర్ వేయించడం జరిగిందన్నారు.టెండర్ ను కొంతమంది నాయకులు రద్దు చేయించడం జరిగిందని,ఎవరు చేశారో ఎందుకు చేశారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.1వ వార్డు లోని ఆ కాలనీ వాసులు తమ రోడ్డు మంజూరు అయిందని సంవత్సరం నుండి చెప్తున్నారు కానీ పనులు ఏమి కావడం లేదు,మురికి నీరు రోడ్డుపైకి వచ్చి దుర్వాసన రావడం జరుగుతుందని చెప్తున్నారని అన్నారు.వార్డు కౌన్సిలర్ అయిన నన్ను తొందరగా ఈ రోడ్డు వేసి సైడ్ డ్రైనేజ్ కట్టించండని ప్రశ్నింస్తున్నారని వాపోయారు.ఆదివారం మున్సిపల్ సహకారంతో జెసిబి సహాయంతో మురికి నీరు మట్టి రోడ్లపైకి రాకుండా బురదమయం కాకుండా.ఇరువైపులా డ్రైనేజ్ కాలువలు కొట్టివ్వడం జరిగిందని తెలిపారు. టియుఎఫ్ఐడిసి నిధులు ఎవరైతే టెండర్లు రద్దు చేయించారో,రీ టెండర్ వేసి 1వ వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు.



# పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**-దళిత నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి**



**వర్ధన్నపేట ప్రతినిధి ,24నవంబర్,(తరంగాలు):**
ఢిల్లీలోని పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పార్లమెంట్ గా నామకరణం చేయాలని అదేవిదంగా కరెన్సీ పై, జాతీయ జెండా పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని దళిత నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పార్లమెంట్ గా నామకరణం చేయాలని,కరెన్సీ,జాతీయ జెండా పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15 న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిదంగా డిసెంబర్ 5 న దళిత నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ నెల చివర నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఉన్నందున ఆ సమావేశాల్లోనే చర్చించి బిల్లు ప్రవేశపెట్టి కేబినెట్ ఆమోదం తెలపాలని అన్నారు.పార్లమెంట్ ముందు 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తమ నిరసన తెలపడం జరుగుతుందని అందులో భాగంగానే ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీ బిడ్డ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిరిజన బిడ్డ, ఇద్దరు అంబేద్కర్ వారసులైన కూడా అత్యున్నత స్థానంలో ఉండి అంబేద్కర్ ను విస్మరించడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందన్నారు.భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ను గౌరవించడం అందరి బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో కంజర్ల సమ్మయ్య,గబ్బెట బాబు,మేడఆనందం,చిన్నపల్లి బాబు,మనోహర్,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు సాగును నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

**-గిట్టుబాటు కానీ ధరలు-సాగుకు దూరమవుతున్న రైతులు**
**-చెరుకు టన్నుకి 500 రూపాయలు బోనస్ చెల్లించాలి**
**-గ్యారెంటీలకు వారంటీ పోతుంది సీఎం సార్! అమలు సంగతేంటి**
**-చెరుకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : నేలకొండపల్లి :**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు సాగుని నిర్వీర్యం చేస్తున్నాయని చెరుకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మండిపడ్డారు. శనివారం మండలంలోని మోటాపురం మల్లేపల్లి గ్రామం మధ్యగల బికేఆర్ గార్డెన్లో చెరుకు రైతుల రాష్ట్ర సదస్సు రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాంబాబు మాట్లాడుతూ చెరకు రైతుల పట్ల ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఫలితంగా చెరకు సాగుకు రైతులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెరుకు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. చెరుకు రికవరీ పేరుతో మద్దతు ధరలు తగ్గించి రైతులను దగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా చెరుకు సాగు గణనీయంగా తగ్గిపోతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చెరుకు రైతుల పట్ల, సాగు పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కొన్ని పంటలకు బోనస్ లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరుకు పంటలకు బోనస్ ప్రకటించకుండా వివక్ష చూపిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తికావస్తుందని 6 గ్యారంటీలకు వారంటీ కూడా పోతుందని మరి అమలు సంగతి ఏంటి సీఎం సార్ అంటూ ప్రశ్నించారు. వానాకాలం రైతు భరోసా ఎకరానికి 15 వేలు ఊసే లేదని, యాసంగి కూడా మరిచిపోతారా అంటూ ఎద్దేవా చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న రకం మాత్రమే కొంటున్నారని, దొడ్డు రకం పండించిన రైతులకు మండలంలో ఒకటి రెండు కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేయడంతో రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల అవస్థలను మంత్రులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీల నిర్మాణం పేరుతో రైతుల నుండి బలవంతంగా భూములను లాక్కోవడం సరైనది కాదన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం వారికి తగిన పరిహారం అందించి



ఆదుకోవాలన్నారు. ఖమ్మం జిల్లాలో చెరుకు సాగకు అనుకూలమైన నేలలు అధికంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో అననుకూలమైన భూములలో కూడా ఫామ్ ఆయిల్ సాగుకు ప్రోత్సాహకాల పేరుతో రైతులను పురమాయించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో సాగుచేసిన అనేకమంది పామాయిల్ రైతులు ఏళ్లు గడుస్తున్నా దిగుబడులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో చెరుకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అవసరమైన చెరుకు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం, చెరుకు మిల్లులు, పరిశోధన సంస్థల భాగస్వామ్యంతో సస్యరక్షణ చర్యలకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని, చీడపీడలను తట్టుకునే నూతన వంగడాలను రూపొందించి రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు సహకరించాలన్నారు. అధిక దిగుబడి నిచ్చే చెరుకు రకాలను ప్రోత్సహించడానికి, శాస్త్రీయ యాజమాన్యాన్ని రైతుల్లో ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం చెరుకు టన్నుకు 4 వేల రూపాయలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చక్కర ముసాయిదా(నియంత్రణ) ఆర్డర్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి విరుగుడు పోరాటాలు మాత్రమేనని, క్షేత్రస్థాయిలో రైతులందరిని సమీకరించి రైతు ఉద్యమాలకు అవసరమైన కార్యాచరణను రూపొందించాలని రైతు సంఘం బాధ్యులకు పిలుపునిచ్చారు.చెరుకు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు శోభన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆరుగాలం కష్టించి అనేక ప్రయాసల కోర్చి చెరుకు సాగు చేసి తీపిని పంచుతున్న రైతన్నలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేదును చవిచూపిస్తుందన్నారు. మోడీ అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా దేశవ్యాప్తంగా అనేక చక్కెర ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చక్కెర నూతన పాలసీ పేరుతో చెరుకు రైతులను సాగు నుండి గెంటివేసి విదేశాల నుండి చక్కెర, బెల్లం దిగుమతి చేసుకునేలా మోడీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ చెప్పిన విధంగా 9.5 శాతం చెరుకు రికవరీపై టన్నుకి 5500 ఇవ్వాల్సి ఉన్న అమలు చేయడం లేదన్నారు. ఫ్యాక్టరీకి చెరుకు తరలించిన 14 రోజులలో రైతుల ఖాతాలో డబ్బులు జమ కావాల్సి ఉన్న సకాలంలో అందడం లేదన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా దేశవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతులంతా సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ సంస్కరణల మూలంగా చక్కెర పరిశ్రమలు మూతపడుతున్నాయన్నారు. జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు గానుగ ఆడించే సామర్థ్యం కలిగిన రెండు ఫ్యాక్టరీలు నేడు 60 వేల మెట్రిక్ టన్నులకు పడిపోయిందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించి రైతులను వ్యవసాయం నుండి దూరం చేసేందుకు ప్రధాని మోడీ కుట్ర చేశారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం కూడా శూన్యమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 12 మందితో కూడిన చెరుకు రైతుల సంఘం రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా వనపర్తి, ఖమ్మం జిల్లాలకు చెందిన జి ఎస్ గోపి, బొంతు రాంబాబులతో పాటు సభ్యులుగా రచ్చ నరహారావు, పి తోటకూరి రాజశేఖర్ (రాజు), విజయపాల్ రెడ్డి, డి మోతీరాం నాయక్, ఎం గంగాధర్, మల్లెంపాటి రామారావు,ఇమ్మడి సుదీర్, యలమద్ది లెనిన్, రాసాల కనకయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో చెరుకు రైతుల సంఘం, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు , చింత నిప్పు చలపతిరావు,గుడవర్తి నాగేశ్వరరావు, మల్లెల సన్మంతరావు, బిక్కసాని గంగాధర్, ఇంటూరి అశోక్, భూక్య కృష్ణ, కట్టేకోల వెంకన్న, ఎడవల్లి రమణారెడ్డి, డేగల వెంకటేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బాల్ రెడ్డి, వాసిరెడ్డి వరప్రసాద్, మట్టపల్లి అంజయ్య, ఎలమద్ది వెంకటేశ్వర్లు, ఆలగడప అంజయ్య, బలుసు హనుమంతరావు, గురజాల వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, వాసంశెట్టి నరసయ్య, పగడాల నాగేశ్వరరావు, బోయినపల్లి వీరయ్య, వీరస్వామి, గన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేస్తాం

**-మంత్రులు పొంగులేటి,తుమ్మల హామి**
**-స్థంభాద్రి జర్నలిస్ట్ సోసైటికి మంత్రుల అభినందనలు**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం:నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించే పక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గ్రహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్ట్ యూనియన్లు టియుడబ్ల్యుజె (ఐజెయు),టియుడబ్ల్యుజె (టి జెఎఫ్), టిడబ్ల్యుజెఎఫ్(ఫేడరేషన్) ఆధ్వర్యంలో స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ఇద్దరు మంత్రులను కలిసింది.ఈ సందర్బంగా మంత్రులు మాట్లాడ్తూ అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలను అందించాలనే క్రతనిశ్చయంతో ఉందన్నారు. ఖమ్మం లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను అందించాలనే సానుకూల ద్రక్పథంతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. ఖమ్మంలో సోసైటి ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు దక్కే విధంగా మూడు యూనియన్లు సమిష్టిగా క్రషి చేయాలని ఈ సందర్బంగా మంత్రులు సూచించారు. ప్రభుత్వం తరుపున ఏలాంటి ఇబ్బందులు ఉన్నతమ ద్రష్టికి తీసుకోస్తే వెంటనే పరిష్కరిస్తామని ఇద్దరు మంత్రులు హామి ఇచ్చారు.జర్నలిస్టుల బ్రంధం కలిసిన వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల వెనువెంటనే ఖమ్మం జిల్లాకలెక్టర్ కు ఫోన్ చేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేయాలని అదేశించారు.మరో మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించారు. సోసైటికి అదనంగా కేటాయించాల్సిన 8 ఎకరాల స్థలం సమస్యను కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.మరోసారి యూనియన్ ,సోసైటి ముఖ్యులతో భేటి అవుతానని హామిఇచ్చారు ఈ సందర్బంగా ఇద్దరు మంత్రులు జర్నలిస్ట్ సోసైటి కొత్త పాలకవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ,జిల్లా శాఖ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు రాము తోపాటు స్థంభాద్రి హౌజింగ్ సోసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు మైసపాపారావు,డైరెక్టర్లు పివి సత్యనారాయణ, బత్తిని వాసు,అలస్యం అప్పారావు ,కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావు (ఆంధ్రజ్యోతి), లింగయ్య(ఈనాడు), పొన్నం శ్రీధర్(ది హిందూ), మామిడాల భూపాల్ రావు(ఎన్ టివి) ,మహేందర్ (సాక్షిటివి), టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు మైనోద్దీన్, జనార్ధనాచారి, నామ పురుషోత్తం, సత్యనారాయణ, ఏలూరి వేణు, చెరుకుపల్లి శ్రీనివాస్, కళ్యాణ్, మేడిరమేశ్, గోపాల్ రావు, అర్బన్ ప్రసాద్, శ్రీనివాస్, టియుడబ్ల్యుజె(టిజిఎఫ్)జిల్లా కార్యదర్శి చిర్రారవి, నాయకులు వెంకటరమణ, కోటేశ్వర్ రావు,జగదీశ్ ,రజీనికాంత్,గుద్దేటి రమేశ్ బాబు, రాఘవ,చక్రి ,జానిపాష, నాగరాజు, టౌన్ రిపోర్టులు రాంబాబు, సాయి,గోపి,ఉమేశ్ ,రవి, మహిళ జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ , ఫ్రింట్ ఆండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు,వీడియో,ఫోటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలి

**-దుగ్గొండి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఎ మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్**



**నర్సంపేట,నవంబర్24 (తరంగాలు):**
ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో 2005 సమాచార హక్కు చట్టం బోర్డులను నియమించాలని ఆయా ఆఫీసులలో సమాచార అధికారి పేరు వ్రాసి పెట్టాలని దుగ్గొండి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడు గూడపు అమరేందర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు ఏ అధికారిని సమాచారం అడగాలో పౌరులకు తెలిసే విధంగా బోర్డులను ఏర్పాటు చేయడమే కాకుండా వారి ఫోన్ నెంబర్లను రాసేలా చూడాలని వారి కార్యాలయంలో వారి టేబుల్ ముందు కూడా వారి వారి హోదాలను,వారు పని చేసే పోస్టులను,వారి పేర్లను కూడా నేమ్ బోర్డులుగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని,అలా చేసినప్పుడే ప్రజలకు సమాచారం పూర్తిగా అందించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. మండలంలో కూడా ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆయా శాఖ అధికారులను కోరారు.

# పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రశిష్ఠ పూజ లో ప్రత్యేక పూజలు

**-నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 24 (తరంగాలు)**
న్యూ శాయంపేట 31 డివిజన్ హనుమకొండ లోని ద్రోణగుట్ట శ్రీ శ్రీ త్రివేద్రి సంతోష లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు అనంతరం ఆలయ ఆవరణంలో నిర్మించుకుంటున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రశిష్ఠ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు,దేవాలయ ఇంచార్జ్ సత్యవతి,సూర్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, 31 డివిజన్ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కుల వివక్షత దారుణం

**-ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్? బాణోత్? భద్రునాయక్?**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మత సామరశ్యానికి చిరునామాగా ఉన్న ఖమ్మం జిల్లాలో కుల వివక్షత జాఢ్యం వెలుగుచూడడం దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్? బాణోత్? భద్రునాయక్? ఆదివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం కరుణగిరి ప్రాంతంలోని ఒక అపార్ట్? మెంటులో మాత్రమే ఇలాంటి ఉదంతం చోటుచేసుకుందని,మరెక్కడా లేదని భావించడం తప్పని ఖమ్మంలోని చాలా ప్రాంతాలలో వెలుగు చూడని కుల వివక్షత దాగిఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎక్కడో హైదరాబాదు లేదా కరీంనగర్?, నిజామాబాద్?, మహబూబ్? నగర్? ప్రాంతాల్లో మాత్రమే మత కలహాలు జరగడం, కుల వివక్షత ఘటనలు చోటుచేసుకోవడం చాలా సార్లు మనం గమనించి ఆశ్చర్యపోతున్నాము.నిజానికి ఇది ఖమ్మంలో కూడా ఎప్పటినుండో కానరాకుండా జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు అంటే చిన్నచూపుకు కారణం గత దశాబ్ద కాలం నుంచి బాగా పెరిగిన బీజేపీ ప్రాభల్యం దీనిని ఖమ్మం జిల్లాలోని కుల ప్రజా సంఘాలు,వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించడమే కాకుండా,దీనిపై ఒక కార్యచరణను రూపొందించాలని కోరారు. మతతత్వ, కులతత్వ,విక్షను ప్రదర్శిస్తున్న నిందితులను కఠినంగ శిక్షించాలని డిమాండ్? చేశారు.

## సమస్యల పరిష్కారంలో మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా వుండాలి

**రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సమస్యల పరిష్కారంలో మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా వుండాలి చైర్మన్,రాష్ట్ర మార్క్ఫెడ్ డీసీఎంఎస్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మామిడితోటలో ఆదివారం మున్నూరు కాపుల కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులు పార్టీలకతీతంగా,ఐక్యంగా మనుగడ సాగించాలన్నారు.ఏ సమస్య వచ్చినా సమిష్టిగా పరిష్కరించుకోవాలన్నారు.తానెప్పుడూ మున్నూరు కాపు కులస్తులకు అందుబాటులో వుంటానని కొత్వాల తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు కులస్థులు పాల్గొన్నారు.

## నాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేసింది

**కేసీఆర్ సినిమాను వీక్షించిన మాజీ చీఫ్ విప్**

**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 24 (తరంగాలు)**
జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్ నటించి,నిర్మించిన కేసీఆర్ చిత్రాన్ని మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం రోజున వీక్షించారు.మొదట సినిమా చిత్ర యూనిట్ హీరో రాకేష్,దర్శకుడు అంజి, నటీనటులు మాజీ చీఫ్ విప్ తో కలిసి భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వరంగల్ లోని రామ్ లక్ష్మణ్ థియేటర్లో చిత్ర యూనిట్ తో కలిసి సినిమా ఆసాంతం తిలకించారు.
అనంతరం మాట్లాడుతూ....రాకింగ్ రాకేష్ నటించి నిర్మించిన కేసీఆర్ చిత్రం ఎంతో హృద్యంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా చిత్ర బృందం అందరినీ అభినందించారు.శాలువా పూల బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.నాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేసిందని తెలిపారు.ఉద్యమ నాయకుడు,కేసీఆర్ ఉద్యమ సమయంలో నర్సంపేటకు పెళ్లికి వచ్చిన సంఘటనను ఉద్యమ నాయకులుగా నేను,పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోలేమన్నారు.చరణ్ అర్జున్ అందించిన సంగీతం నేపథ్యం సంగీతం అద్భుతంగా ఉందని,గోరేటి వెంకన్న ఇతరుల గాత్రం సినిమాకి ప్రాణం పోసిందని అన్నారు.కేసీఆర్ కు తెలంగాణకు పేగు బంధం ఉందని,ఈ చిత్రం అద్భుత విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.పార్టీ శ్రేణులతో కలిసి సినిమాను వీక్షించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా పొందుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ మహమ్మద్ షఫీ,5 వ డివిజన్ అధ్యక్షులు చందర్,బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తొర్రూరు,నవంబర్ 24(తరంగాలు):**
తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన హనుమాండ్ల వెంకట్ రెడ్డి (రిటైర్డ్ టీచర్) శనివారం రాత్రి మృతి చెందాడు.పాలకుర్తి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి భౌతిక దేహాన్ని సందర్శించారు. అనంతరం ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మృతుడు వెంకట్ రెడ్డి వేలాదిమందికి విద్యను అందించాడని, అనేకమందిని ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు కృషి చేశాడని అన్నారు.ఆయన మృతి బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు ఇట్టే సోమిరెడ్డి,బిజ్జల వరప్రసాద్,ప్రతి కంఠం దేవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కిషోర్ స్వగృహంలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



**షాద్ నగర్,నవంబర్ 24(తరంగాలు):**
షాద్ నగర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ స్వగృహనికి రామగుండము కమిషనర్ ఆఫ్ పోలీస్ విచ్చేశారు. పుట్టిన రోజూ వేడుక జరుపుకుంటున్న కిషోర్ కూతురు ఒగ్గు దేవిశ్రీ కమిషనర్ ఆశీర్వాదించారు. మంచిగా చదువు కోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.

# 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-పూలే,అంబేద్కర్ వర్ధంతిలను ఘనంగా నిర్వహించాలి**
**-టిఏవైఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి**



**పర్వతగిరి,24నవంబర్,(తరంగాలు):**
75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి కోరారు.ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ వల్లందాస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై మాట్లాడారు.ఈనెల 26న 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని,ఈనెల 28న మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి, డిసెంబర్ 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని,భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అనే జెండా ఆవిష్కరణ చేయాలని,రాజ్యాంగ పీఠిక,విద్యా సంస్థల్లో, అదేవిధంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో చదివి వినిపించాలని,ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. మహనీయుల వర్ధంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మహాత్మ జ్యోతిరావు పూలే,అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని భారత రాజ్యాంగమే ఈ దేశానికి దిశా నిర్దేశం అని,భారత రాజ్యాంగం లేనిదే పరిపాలన లేదన్నారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాలన్నారు.ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ధర్మయ్య, దండంపెల్లి సైదులు,హర్షం దర్గస్వామి,బొట్ల వెంకటేశ్వర్లు, బానోత్ భాస్కర్ నాయక్,రామావత్ దీప్లా నాయక్, బొట్ల ప్రభాకర్, మురళి,యాకోబ్, కుమారస్వామి, గొలుసుల యాకయ్య యాదవ్,దశ్రు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనమిస్తున్న ఎంపీడీవోను తక్షణమే తొలగించాలి

**-కెవిపిఎస్ డిమాండ్**
**-ప్రజా సమస్యలపై పట్టింపు లేదు**
**-కింది స్థాయి అధికారుల మీద పర్యవేక్షణ లేదు**



**నర్సింహులపేట, నవంబర్ 24, తరంగాలు**
నర్సింహుల పేట మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవోను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కూరంది సురేష్ మందుల యాకూబ్ డిమాండ్ చేశారు మండల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ఆగస్టు సెప్టెంబర్ నెలలో అకాల వర్షాలు కురువగా మండలం మొత్తం అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మండల మొత్తం పర్యవేక్షిస్తూ కిందిస్థాయి అధికారులకు సలహాలు సూచనలు చేయవలసి ఉండగా కనీసం జాడ పత్త లేకపోవడం ఆమె నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అకాల వర్షాలతోటి గ్రామాలలో శానిటేషన్ కరువు అయింది అని సదరు ఎంపీడీవోకు విన్నవించిన కనీసం సమాధానం లేకపోవడం విడ్డూరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను కూడా పరిశీలించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో ను తక్షణమే విధుల నుంచి తొలగించి నర్సింహులపేట మండల కేంద్రానికి నూతన ఎంపీడీవోను నియమించవలసిందిగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో కలెక్టర్ గారిని కోరుతున్నాము. మండల అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న సంబంధిత ఎంపీడీవో గారిని తక్షణమే విధుల నుంచి తొలగించకుంటే కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు ప్రభుత్వ కార్యాలయం ముట్టడికి వెనుకడబోమని హెచ్చరిస్తున్నాము.

# కార్మికులకు కనీస వేతనాలు,ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు చేయాలి

**-ఏఐటియుసి డిమాండ్**

**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 24 (తరంగాలు)**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది.తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) హనుమకొండ జిల్లా ప్రథమ మహాసభలు నవంబర్ 23, 24 తేదీలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి అధ్యక్షతన హనుమకొండ, బాలసముద్రం ఏఐటియూసి కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. ఏసురత్నం,రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి మహాసభ ను ఉద్దేశించి ప్రసంగిస్తూ హైదరాబాదు తర్వాత రెండోవ స్థానంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉందని కార్మికులకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచలేదని కాంగ్రెస్ ప్రభుత్వమైన కార్మికులకు కనీస వేతనాలు రూ.26,000/లు అమలు చేయాలని కార్మిక సంఘాలు పోరాటాలు చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు పెంచేంతవరకు పోరాటాలు సాగుతాయని గత రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ. ఎంఎస్ నెంబర్ 60 తేదీ:11/6/2021 రోజు విడుదల చేయడం జరిగింది.రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వివిధ కేటగిరీల వారీగా కార్మికులకు పైన పేర్కొన్న జీ.ఓ ప్రకారం వేతనాలు ఇవ్వాలి. రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీలలో రెండు పూటల పని విధానాన్ని నిర్వహిస్తున్నారు.ఈ యొక్క విధానాన్ని రద్దు చేసి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్మికులను పనుల్లో కొనసాగించాలి.ఉదయం చలి ఎక్కువగా ఉందన్న దృష్ట్యా కార్మికులను ఉదయం 6:30 గంటలకు హాజరు తీసుకోవాలని జీ.ఓ నెంబర్ 60 ప్రకారం డ్రైవర్స్ , వాటర్ సప్లై ,ఎలక్ట్రీషన్,సూపర్ వేజర్స్,డేటా ఆపరేటర్స్ లకు ?.19500/-లు అమలు చేయాలి.కంప్యూటర్ ఆపరేటర్స్ , వర్క్ ఇన్స్పెక్టర్,కార్మికులకు ?.22,750/-లు వేతనాలను అమలు చేయాలని జీ.ఓ ఇచ్చిన నాటినుండి నేటి వరకు వీరికి రావాల్సిన ఏరియర్స్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. కార్మికులకు 60 సంవత్సరాలు పైబడిన కార్మికునికి 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం లో మరణించిన కార్మిక కుటుంబానికి ?.25 లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఈ జిల్లాలో ఈఎస్ఐ సదుపాయం లేక కార్మికులకు వైద్యం అందుతలేదని రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులకు ఐడెంటిటి కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**-అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా సమితి వేల్పుల సారంగపాణి అధ్యక్షులు గా ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజు ఉపాధ్యక్షులుగా డి ధయాకర్,యస్,కె. షమీమ్,ఘంటసాల సదానందం, సహాయకార్యదర్శులు ఐ.మల్లయ్య,వెంకటయ్య, కోశాధికారి,ఏ.ఎల్ల స్వామి,కమిటీ సభ్యులు టి.విజయ్ యాదవ్,తిరుపతి, బొక్కల రజిత,కొలిపాక యాదమ్మ,మస్కుల కోర్ నేల్,మట్టెడ ప్రభ,కొడకండ్ల లక్ష్మి,హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినది.మహాసభకు ప్రత్యేక ఆహ్వానితులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి,సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్,ఏఐటియుసి,జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్, ఐ.ఎఫ్టీ.యూ.సీ. జిల్లా అధ్యక్షులు పాశం రవి యాదవ్, జే.ఏ.సీ అధ్యక్షులు బొట్ల రమేష్,రాజారపు భాస్కర్, టిఎమ్ఆర్పిఎస్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు,మున్యం రఘు, రఘుపతి,మూర్తి రాజు, మున్సిపల్ ప్రైవేట్ ఉద్యోగ,సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

## చౌదర్పల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి




**వెల్దండ, నవంబర్ 24(తరంగాలు):**
వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో పలు సమస్యల గురించి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి యువ నాయకుడు మారేపల్లి రమేష్ గౌడ్ వినతిపత్రం సమర్పించారు.ఈ వినతిపత్రంలో వాటర్ ట్యాంక్, స్ట్రీట్ లైట్, ఆట స్థలము, అండర్ డ్రైనేజ్ కాల్వ వంటి సమస్యలను ఆయన వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలోనే సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## బిజినెస్

# టాప్-8 సంస్థల ఎం-క్యాప్ రూ.1.55 లక్షల కోట్లు వృద్ధి..

### హెచ్డీఎఫ్సీ బ్యాంక్.. టీసీఎస్‌లకు భారీగా లబ్ధి..!




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలో టాప్-10 కంపెనీలలో ఎనిమిది కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,55,603.45 కోట్లు వృద్ధి చెందింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా లబ్ధి పొందాయి. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1,536.8 పాయింట్లు (1.98 శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 374.55 (1.59 శాతం) పాయింట్లు పెరిగాయి. బీఎస్ఈ సెన్సెక్స్ శుక్రవారం 1961.32 పాయింట్లు (2.52 శాతం) వృద్ధి చెంది 79,117.11 పాయింట్లు పెరిగితే, ఎన్ఎస్ఈ నిఫ్టీ 557.35 (2.39 శాతం) పుంజుకుని 23,907.25 పాయింట్ల వద్ద స్థిర పడ్డాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.40,392.91 కోట్లు వృద్ధి చెంది రూ.13,34,418.14 కోట్ల వద్ద స్థిర పడింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.36,036.15 కోట్లు పెరిగి, రూ.15,36,149.51 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.16,266.54 కోట్లు పుంజుకుని రూ.9,01,866.22 కోట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.16,189.33 కోట్ల లబ్ధితో రూ.7,90,151.83 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.13,239.95 కోట్లు పెరిగి రూ.5,74,569.05 కోట్లకు చేరుకున్నది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.11,508.91 కోట్లు పుంజుకుని రూ.5,94,272.93 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.11,260.11 కోట్లు వృద్ధి చెంది రూ.8,94,068.84 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.10,709.55 కోట్లు పెరిగి రూ.7,28,293.62 కోట్ల వద్ద ముగిసింది.


# దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.26,533 కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు ఔట్..!




అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి ఎన్నికవ్వడం, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నెలలో ఇప్పటి వరకూ దేశీయ స్టాక్ మార్కె నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) రూ.26,533 కోట్ల విలువైన పెట్టుబడులు ఉపసంహరించారు. దేశీయ కార్పొరేట్ సంస్థల త్రైమాసిక ఫలితాలు అంతంతే ఉండటంతోపాటు చైనా మార్కెట్లలో పెట్టుబడుల దిశగా విదేశీ ఇన్వెస్టర్లు దృష్టి సారిస్తున్నట్లు కనిపిస్తున్నది. అక్టోబర్ నెలతో పోలిస్తే ఈ నెలలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు తక్కువగా రూ. 94,017 కోట్ల పెట్టుబడులు ఉపసంహరించారు. ఓవరాల్‌గా ఇప్పటి వరకూ విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడులు నికరంగా రూ.19,940 బయటకు వెళ్లిపోయాయి. సెప్టెంబర్ నెలలో దేశీయ మార్కెట్లలో రూ.57,724 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టారు. గత ఏడాది కాలంలో ఇది తొమ్మిది నెలల గరిష్టం. ఈ నెల 22 నాటికి ఎఫ్ పీఐలు రూ.26,533 కోట్ల పెట్టుబడులు విత్ డ్రా చేస్తే గత నెలలో రూ.94,017 కోట్లుగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ విధాన నిర్ణయాలను బట్టి భవిష్యత్ పరిణామాలు ఉంటాయని విశ్లేషకులు చెప్పారు.

# అదానీ-హిండెన్ బర్గ్ కేసు..

### అమెరికా అభియోగాలను రికార్డుగా పరిగణించాలని సుప్రీంలో పిటిషన్




గౌతం అదానీ- హిండెన్ బర్గ్ వివాదంపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. సౌర విద్యుత్ ప్రాజెక్టులకు ఆమోదం పొందేందుకు భారత్ లోని వివిధ రాష్ట్రాల అధికారులకు ముడుపులిచ్చారన్న ఆరోపణలపై అమెరికా కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. అమెరికా కోర్టులో అభియోగాలను గౌతం అదానీ %-% హిండెన్ బర్గ్ కేసులో రికార్డులుగా పరిగణించాలని పిటిషనర్ కోరారు. అమెరికా కోర్టులో అభియోగాలకు గౌతం అదానీ-హిండెన్ బర్గ్ కేసుకు సారూప్యత ఉందన్నారు. అమెరికా కోర్టులో అభియోగాల నమోదుతో 'అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందని వెల్లడిస్తుంది. ఈ ఆరోపణలు తీవ్రమైనవి. జాతి ప్రయోజనాల రీత్యా భారత దర్యాప్తు సంస్థలు కూడా దర్యాప్తు చేపట్టాలి' అని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్న సెబీ కూడా సమగ్ర నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.


# ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికిన రిషబ్ పంత్.. అయ్యర్‌కు కూడా భారీ ధర

## స్పోర్ట్స్




ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ రికార్డు ధర పలికాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు పంత్ అమ్ముడుపోయాడు. లక్నో టీమ్ పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్ 2024 టైటిల్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ రికార్డు బద్ధలైంది. పంత్ కంటే ముందు శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ టీమ్ రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. శ్రేయాస్ అయ్యర్ కోసం పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు పోటీపడ్డాయి. వేలం రూ.7.5 కోట్లు దాటిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలోకి వచ్చింది. రెండు జట్లు ధర పెంచుకుంటూ పోయాయి. దాంతో ఐపీఎల్ వేలంలో రూ.20 కోట్ల మార్క్ దాటిన తొలి భారత ప్లేయర్‌గా శ్రేయాస్ అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్ 2024లో మిచెల్ స్టార్క్ రూ.24.75 కోట్లు ధర పలికి అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును శ్రేయాస్ అయ్యర్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో రూ.25 కోట్ల మార్కు దాటిన మొదటి ఆటగాడిగా కూడా అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. చివరికి పంజాబ్ కింగ్స్ జట్టు శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. దాంతో స్టార్క్ రికార్డు బద్ధలైంది. ఆ తర్వాత కాసేపటికే శ్రేయాస్ అయ్యర్ రికార్డును రిషబ్ పంత్ బద్ధలు కొట్టాడు. కాగా, ఈసారి వేలంలో మిచెల్ స్టార్క్ ధర ఘోరంగా పడిపోయింది. గత ఐపీఎల్‌లో రూ.24.75 కోట్ల ధర పలికిన స్టార్క్ ఈసారి 11.75 కోట్లకు అమ్ముడు పోయాడు.

# టెస్టుల్లో కోహ్లీ 30వ సెంచరీ.. ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్




బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో ఆస్ట్రేలియా ముందు భారత్ భారీ లక్ష్యాన్ని ఉంచింది. రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 487 పరుగుల వద్ద భారత్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఆస్ట్రేలియాకు 533 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్యచేధన కోసం బరిలో దిగిన ఆస్ట్రేలియా ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. బుమ్రా బౌలింగ్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ నాథన్ మెక్ స్వీని ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అంతకుముందు మూడో రోజు ఆట మొదలవగానే భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ తమ నిలకడైన ఆటను కొనసాగించారు. అయితే కాసేపటికి తన వ్యక్తిగత స్కోర్ 77 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ ఔటయ్యాడు. ఆ తర్వాత జైస్వాల్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. తర్వాత ఆటలో దూకుడు పెంచి 161 పరుగులకు చేరుకున్న తర్వాత ఔటయ్యాడు. జైస్వాల్ ఔట్ తర్వాత పంత్, ధ్రువ్ జురేల్ వెంటవెంటనే ఔటయ్యారు. విరాట్ కోహ్లీ నిలదొక్కుకుని వాషింగటన్ సుందర్ (29), నితీష్ రెడ్డి (38 నాటౌట్) సహకారంతో పరుగుల వరద పారించాడు. మొత్తానికి 145 బంతులను ఎదుర్కొని టెస్టుల్లో తన 30వ సెంచరీని సాధించాడు. అంతకుముందు కేఎల్ రాహుల్ ఔటవగానే క్రీజులోకి వచ్చిన పడిక్కల్ (25) కుదురుకుంటున్నట్లే కనిపించినా కొద్దిసేపటికే ఔటయ్యాడు.

# వేలంలో అమ్ముడు పోని పడిక్కల్.. డేవిడ్ వార్నర్.. కారణమిదేనా..?




భారతీయ క్రికెట్ అభిమానులకు కన్నుల పండువగా నిలిచే ఐపీఎల్.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు జట్ల ఎంపిక కోసం జరిగే వేలం అంటే అంతే క్రేజీ. ఐపీఎల్ ఆటగాళ్ల వేలంలో ప్రతి ఏటా ఆశ్చర్యకర ఘటనలు నమోదు చేసుకుంటూనే ఉన్నాయి. అన్ క్యాప్డ్ ప్లేయర్ మీద అసాధారణ మొత్తం చెల్లిస్తుంటాయి ఫ్రాంచైజీలు. కానీ అనుభవం గల ప్లేయర్ మాత్రం అమ్ముడు పోక పోవడం విచిత్రంగా ఉంటుంది. ఐపీఎల్ 2025 కోసం ఆదివారం సౌదీ అరేబియా రాజధాని జెడ్డాలో జరిగిన తొలి రోజు వేలం కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదు. టీం ఇండియా ప్లేయర్ దేవ్ దత్ పడిక్కల్ కోసం ఏ ఫ్రాంఛైజీ బిడ్ దాఖలు చేయలేదు. లెఫ్ట్ హ్యాండ్ టాప్ ఆర్డర్ బ్యాటర్ పడిక్కల్.. ప్రస్తుతం టీం ఇండియాకు ప్రాతినిధ్యం వహించట్లేదు కానీ.. దేశవాళీ క్రికెట్ లో కర్ణాటకకు ఆడుతున్నాడు. ఈ 24 ఏండ్ల కుర్రాడు ఐపీఎల్ టోర్నీలో 1500కి పైగా పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 123 పరుగులు. గత సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్, 2023లో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీలకు ఆడాడు. 200లకు పైగా పరుగులు చేసిన అతడికి 2020, 2021 బెస్ట్ సీజన్లుగా నిలిచాయి. ప్రస్తుత వేలంలో అత్యధికంగా రిషబ్ పంత్ రూ.27 కోట్లు, శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లు పలికారు. కానీ రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ మాదిరిగా స్టార్ ప్లేయర్ అయినా దేవ్ దత్ పడిక్కల్ మాత్రం ఎంపిక కాలేదు. ఈ సీజన్‌లో ఎంపిక కానీ పడిక్కల్ ఒక్కడే కావడం గమనార్హం. 2009 నుంచి ఐపీఎల్ లో భాగస్వామిగా ఉన్న డేవిడ్ వర్నర్ రెండు టీంలకు ఆడాడు. తొలుత ఢిల్లీ క్యాపిటల్స్, తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మూడుసార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న వార్నర్.. 2016లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సారథిగా ఐపీఎల్ టైటిల్ తెచ్చి పెట్టాడు. ఐపీఎల్ లో బుల్ గా చెప్పుకునే వార్నర్ 6565 పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 140 పరుగులు.




# శివరాజ్ కుమార్ 'భైరతి రణగల్' ట్రైలర్ రిలీజ్

కన్నడ చక్రవర్తి స్టార్ హీరో శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం భైరతి రణగల్. ఈ సినిమాకు నర్తన్ దర్శకత్వం వహిస్తుండగా.. సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా కన్నడలో నవంబర్ 15న ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన టాక్‌తో తాజాగా తెలుగులో డబ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే శివరాజ్ కుమార్ మరోసారి తన మాస్ యాక్షన్‌తో అలరించబోతున్నట్లు తెలుస్తుంది. 2017లో సూపర్ హిట్ చిత్రంగా నిలిచిన మఫ్తీకి ప్రీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుండగా.. గీతా పిక్చర్స్ బ్యానర్ పై గీతా శివరాజ్ కుమార్ ఈ సినిమాను నిర్మించింది. తెలుగుతో పాటు తమిళంలో ఈ చిత్రాన్ని నవంబర్ 29న విడుదల చేయనున్నారు మేకర్స్.

# సుకుమార్, రామ్ చరణ్ సినిమాలో సాయి పల్లవి.?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు సుకుమార్ పుష్ప 2 సినిమాతో ఫుల్ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. గత 5 ఏండ్లుగా ఈ ప్రాజెక్ట్‌తోనే ట్రావెల్ అవుతున్నాడు సుకుమార్. అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం కొన్ని రోజులు గ్యాప్ తీసుకోనున్నాడు సుకుమార్.అయితే పుష్ప 2 అనంతరం ఈ లెక్కల మాస్టార్ రామ్ చరణ్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌సీ17 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌కు సంబంధించి ఒక క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కథానాయికగా.. సాయి పల్లవిని తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే రామ్ చరణ్‌తో ఫస్ట్ జోడి కట్టబోతుంది సాయి పల్లవి. కాగా దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# టాలీవుడ్ రేసులో భాగ్య శ్రీ బోర్సే దూకుడు.!

గత ఐదేళ్లలో టాలీవుడ్‌కు దూసుకొచ్చిన హీరోయిన్లు ఎవరు అంటే ముందుగా గుర్తుకొచ్చే పేర్లు కృతి శెట్టి, శ్రీలీల. వీళ్ళతో పాటు చాలా మంది ముద్దుగుమ్మలు పరిచయమైనా.. వీళ్ళ స్థాయిలో ప్రభావం చూపించలేదు.తాజాగా మరో బ్యూటీ ఇదే దూకుడు చూపిస్తున్నారు. తొలి సినిమా ఫ్లాప్ అయినా.. మూడు సినిమాలు సైన్ చేసి సంచలనం రేపుతున్న ఆ భామ ఎవరో తెలుసా..? కరోనా టైమ్‌లో కరోనా కంటే వేగంగా తెలుగు ప్రేక్షకులకు చేరువైన బ్యూటీ కృతి శెట్టి.ఉప్పెన అనే ఒక్క సినిమాతో కుర్రాళ్ల గుండెలకు బాగానే గాయం చేసారు ఈ భామ. అదే ఊపులో రెండేళ్ల పాటు వరస సినిమాలతో రచ్చ రచ్చ చేసారు కృతి శెట్టి.ఈమె తర్వాత శ్రీలీల ఇదే స్థాయిలో దూకుడు చూపించారు. ఇప్పుడు ఈ ఇద్దరూ సైలెంట్ అయిపోయారు. కృతి శెట్టికి తెలుగు కంటే తమిళం, మలయాళం నుంచి ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి.దాంతో అక్కడే ఫోకస్ చేస్తున్నారు ఈ బ్యూటీ. మరోవైపు శ్రీలీలకు రవితేజ సినిమాతో పాటు నితిన్, పవన్ కళ్యాణ్ సినిమాలు చేతిలో ఉన్నాయి. మరోవైపు పుష్ప 2లో స్పెషల్ సాంగ్ కూడా చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల దూకుడు కాస్త తగ్గడంతో భాగ్య శ్రీ బోర్సే రేసులోకి వచ్చారు.మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా భాగ్య శ్రీ మాత్రం హిట్ అయ్యారు. ఆమె గ్లామర్‌కు రెస్పాన్స్ అదిరిపోయింది. నిజానికి ఈ సినిమా విడుదలకు ముందే మూడు నాలుగు సినిమాలు ఓకే చేసారు భాగ్యశ్రీ. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి.ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి, విజయ్ దేవరకొండ సినిమాతో పాటు దుల్కర్ సల్మాన్‌తో నటిస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌తో రానా నిర్మిస్తున్న కాంతాలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.






# పుష్ప 2 ది రూల్..

## అల్లు అర్జున్, శ్రీలీల కిస్సిక్ ఫుల్ సాంగ్ వచ్చేసింది

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ – సుకుమార్ కాంబోలో వస్తోన్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉంది టీం. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం కిస్సిక్ లిరికల్ సాంగ్‌ను లాంచ్ చేశారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ పాటలో అల్లు అర్జున్, శ్రీలీల స్టైలిష్ ఊరమాస్ స్టెప్పులతో హెూరెత్తిస్తున్నారు. కిస్సిక్ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. లీల, బన్నీ స్టైలిష్ కలర్‌ఫుల్ డ్యాన్స్‌తో థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారంటీ అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. చంద్రబోస్ రాసిన ఈ పాటను పాడింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్ట్‌కు అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్

ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న గేమ్‌ఛేంజర్ పైనే ఉన్నాయి. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్.అయితే మూవీ నుంచి ఇప్పటికే టీజర్‌తో పాటు రెండు పాటలను విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా థర్డ్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీలోని థర్డ్ సింగిల్‌ను నవంబర్ 28న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ మూవీలో కన్నడ నటుడు జయరాయ్, సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com